19వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 09 ఏప్రిల్ 2025 పేజీలు : 8

## విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

◆అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 8 :** విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి.నరేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం జగిత్యాల అల్ఫోర్స్ జూనియర్ కళాశాల విద్యార్థుల విడ్కోలు సమావేశానికి ముఖ్య అతిథిగా హజరై జ్యోతి ప్రజ్వళన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, సమాజంలో ఉన్నత స్థానంలో స్థిరపడి మంచిపేరు సంపాదించుకొని సమాజంలో ముందంజలో నిలువాలన్నారు.అనంతరం విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు పలు సూచనలు చేసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి కృషి

◆ప్రజల అభ్యున్నతే నా లక్ష్యం

◆కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



**చురకలు విలేకరి, కొడిమ్యాల, ఏప్రిల్ 8 :** రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేద్దామని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు.ఎన్నికల వరకే రాజకీయాలని, ఎన్నికల తరువాత ప్రజల అభ్యున్నతే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. కొడిమ్యాల మండల కేంద్రంలోని శివాజీ విగ్రహం నుండి అంగడి బజార్ వరకు 65 లక్షల రూపాయలతో నిర్మించిన రోడ్డును మంగళవారం బండి సంజయ్ ప్రారంభించారు. స్థానిక కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ బీజేపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దీంతోపాటు కొడిమ్యాల మండల కేంద్రంలో 3 కోట్ల 50 లక్షల రూపాయల కేంద్ర నిధులతో వివిధ రోడ్లు, అభివృద్ధి పనులను పరిశీలించారు.వీటిలో 23లక్షల50 వేల రూపాయల ఎంపీ లాడ్స్ నిధులు కాగా, మిగిలినవన్నీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులే. అట్లాగే 2 కోట్ల 59 లక్షల రూపాయలతో మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో నిర్మించిన సీసీ రోడ్లను, ఎంపీ లాడ్స్ నిధులతో చేపట్టిన కిచెన్ షెడ్, కమ్యూనిటీ హాల్స్, పీఏసీఎస్ భవనాల అభివృద్ధి పనులను బండి సంజయ్ పరిశీలించారు. ఈ సందర్భంగా మేడిపల్లి సత్యం, బొడిగె శోభతో కలిసి బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కలిసికట్టుగా పనిచేస్తున్నామని, అందులో భాగంగా రూ.3.5 కోట్ల కేంద్ర నిధులతో కొడిమ్యాల మండంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు కలిసి ప్రారంభించుకోవడం సంతోషంగా ఉందన్నారు. రాజకీయాలకు అతీతంగా కలిసి పనిచేస్తే అభివృద్ధి ఏ విధంగా ఉంటదో చూపిస్తాం. ముఖ్యంగా చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో కేంద్రం నుండి అధిక నిధులు తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు.అనంతరం చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం పరస్పర సహకారంతో అభివృద్ధి కార్యక్రమాల్ని చొప్పదండి నియోజకవర్గంలో అమలు పరచామన్నారు. ఎన్నికల అప్పుడే రాజకీయాలు చేస్తామని మిగతా సమయంలో పార్టీలకు రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిపై దృష్టి పెడతామని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చినాక రాష్ట్రంలో ఎక్కడ కూడా అభివృద్ధి విషయంలో రాజీ పడకూడదన్నారని తెలిపారు. బండి సంజయ్ కూడా అభివృద్ధి పనుల్లో భాగస్వాములమవుతున్నాం అన్నారు చొప్పదండి నియోజకవర్గంలో అభివృద్ధిలో ఎక్కడా కూడా రాజీ పడకుండా అభివృద్ధి చేస్తున్నామన్నారు. బిజెపి కార్యకర్తలు నాయకులు పూడూర్ బస్టాండ్ నుండి కొడిమ్యాల అంబేద్కర్ విగ్రహం వరకు బైక్ ర్యాలీ తో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బండ నరసింహ రెడ్డి, రవీందర్ రెడ్డి, నర్సింహరెడ్డి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నేతల మధ్య ముదురుతున్న వివాదం

◆బైబాపు... జైభీమ్..జైసంవిధాన్ కార్యక్రమంలో జీవన్రెడ్డి వ్యాఖ్యలు దుమారం

◆మాజీ మంత్రి వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన ఎమ్మెల్యే డా. సంజయ్



చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 8: జగిత్యాల నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఇటీవలే సారంగపూర్ మండలంలోని లేచపల్లి గ్రామంలో జరిగిన జైబాపు... జైభీమ్..జైసంవిధాన్ కార్యక్రమంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో దుమారం రేపాయి. జీవన్రెడ్డి మాట్లాడుతూ పదేళ్ళ బిఆర్ఎస్ పార్టీలో అధికారం అనుభవించి ప్రజలను, కాంగ్రెస్ కార్యకర్తలపై దాష్టీకానికి పాల్పడ్డారని, అదే నాయకులు నేడు మళ్లీ కాంగ్రెస్ మసుగులో అధికారాన్ని చేజిక్కించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అధికారం కాంగ్రెస్ కార్యకర్తల శ్రమ ఫలితంతోనే వచ్చిందన్నారు. జీవన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశం కాగా, జీవన్రెడ్డి సందర్భం వచ్చిన ప్రతిసారి పరోక్షంగా ఎమ్మెల్యేడా.సంజయ్కుమార్ను,

2లో

## బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

◆కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ పిలుపు




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 8 :** చలోవరంగల్ పేరుతో బిఆర్ఎస్ పార్టీ నిర్వహించబోయే రజతోత్సవ సభసన్నాహకా సమావేశాన్ని నేడు మాజీమంత్రి కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ అధ్యక్షతన కరీంనగర్ నగరంలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కరీంనగర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ శ్రేణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ.. టిఆర్ఎస్ పార్టీ స్థాపించి 25 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా.. వరంగల్లో లక్షలాది మందితో ఈనెల 27వ తారీఖున భారీ బహిరంగ సభ జరగనున్న నేపథ్యంలో పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ కు కరీంనగర్ అంటే ఎనలేని ప్రేమనీ...అదేవిధంగా కరీంనగర్ ప్రజలకు కేసీఆర్ అంటే ఎంతో అభిమానం అన్నారు. 2001లో సింహగర్జన పేరుతో కెసిఆర్ మొదటి సమావేశాన్ని కరీంనగర్ లోనే ఏర్పాటు చేసి టిఆర్ఎస్ పార్టీని ఏర్పాటు చేశారని గుర్తు చేసారు.తదనంతరం తెలంగాణ ఉద్యమం చేపట్టి తెలంగాణ సాధించారని తద్వారా..తెలంగాణ రాష్ట్రం పదేళ్లలో గణనీయంగా అభివృద్ధి చెందిందన్నారు. ఐతే.. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అబద్ధాల హామీలనిచ్చి గద్దెనెక్కింద న్నారు. ప్రభుత్వ అధికారంలోకి వచ్చి సంవత్సరంనర కాలం గడిచినా నేటి వరకు ప్రజలకు చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. ప్రభుత్వ పాలన కుంటిపడిందని విమర్శించారు. ప్రభుత్వంపై ప్రజలు తిరగబడే సమయం ఆసన్నమైందని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.సమావేశం అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు

2లో

## సన్న బియ్యం...లబ్ధిదారుల్లో సంతోషం...

◆దిగొస్తున్న ధరలు

◆రెట్టింపైన సన్నాల సాగు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 8 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ పథకానికి జిల్లాలో మంచి స్పందన వస్తోంది.ఉదయం నుంచే రేషన్ దుకాణాల వద్ద లబ్ధిదారులు బారులు తీరుతున్నారు. మరో వైపు బహిరంగ మార్కెట్ లో సన్న బియ్యం ధరలు వేగంగా తగ్గుతున్నాయి. రేషన్ కార్డులు లేని ఉద్యోగులు,వివిధ వర్గాల వారు రానున్న 6మాసాల వరకు కొనేందుకు సిద్ధమవుతున్నారు.

**దిగొస్తున్న సన్న బియ్యం ధరలు....**

జగిత్యాల జిల్లా కేంద్రంలో మార్చి 26 న జై శ్రీరాం సన్న బియ్యం ధర క్వి0టాల్ కు హెూల్ సేల్ ధర రూ.5450 ఉండగా ,ఏప్రిల్ 8 న రూ.5000 వరకు అమ్మారు.అంటే క్వింటాలుకు రూ.450 వరకు తగ్గాయి .అలాగే బిపిటి కొత్త బియ్యం క్వింటాలు కు రూ.4100 వరకు అమ్ముతుండగా గత ఏడాది ఇదే సమయంలో రూ.4600 వరకు అమ్మారు.గత 20 ఏళ్లుగా ఇదే ధర కొనసాగు తుండగా సర్కారు ఇస్తున్న సన్న బియ్యంతో మార్కెట్ లో సన్న బియ్యం ధరలు తగ్గుతున్నట్టుగా ఈ నెల ఒకే సారి 5 క్వింటాళ్లు కొనుగోలు చేసిన సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ,వారి సంఘ ప్రతినిధుల తో పాటు వివిధ వర్గాల కొనుగోలుదారులు చెబుతున్నారు.ఈ నెలలో రేషన్ పంపిణీ పూర్తయ్యే లోపు సన్నబియ్యం ధర లు మార్కెట్ లో మరింత తగ్గవచ్చని వ్యాపారులు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

**దొడ్డు బియ్యం పై అయిష్టత....**

సన్న బియ్యం ధరలు తగ్గుతుండడం ..ప్రజలు దొడ్డు బియ్యం తిన డానికి అయిష్టత వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో

2లో

## ఎస్ఎస్సి స్పాట్ రెమ్యునరేషన్ రేట్లను రెట్టింపు చేయాలి



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 8** : ఎస్ఎస్సి పరీక్ష పత్రాల మూల్యాంకన భత్యాన్ని, అలాగే సిబ్బందికి చెల్లించే గౌరవ వేతనం వెంటనే రెట్టింపు చేయాలని స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టియు ) జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మచ్చ శంకర్, బైరం హరికిరణ్ పాఠశాల విద్యాశాఖను కోరారు. ఈ మేరకు మంగళవారం జగిత్యాల జిల్లా విద్యాధికారి కే. రాము కు ఒక వినతిపత్రం సమర్పించారు. జీవో నెంబర్ 18 ద్వారా స్పాట్ రేట్లు అమల్లోకి వచ్చి ఏడు సంవత్సరాలు గడుస్తున్న ఇంత వరకు పెంచకపోవడం సరికాదన్నారు. స్పెషల్ అసిస్టెంట్లకు సైతం రవాణా భత్యం, దినసరి భత్యం టిఏ, డిఏ చెల్లించాలని డిమాండ్ చేశారు. గతంలో లాగా స్పాట్ ముగిసే రోజునే రెమ్యునరేషన్ నగదు రూపంలో చెల్లించాలని డిమాండ్ చేశారు.

## నేడు వీర హనుమాన్ విజయ యాత్ర



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 8** : విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం మెట్ పల్లి కాశి బాగ్ హనుమాన్ మందిరం నుండి అయ్యప్ప స్వామి మందిరం వరకు వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు తెలిపారు. మంగళవారం వారు మాట్లాడుతూ హనుమాన్ దీక్ష సాములు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు పోహార్ తుకారాం, మెట్పల్లి ప్రఖండ కార్యదర్శి మర్రి భాస్కర్, పట్టణ అధ్యక్షులు అరిగెల సత్యనారాయణ, పట్టణ కార్యదర్శి వేములవాడ రాజశేఖర్, ముక్క నరేష్, గుండు ప్రభాకర్, ఉత్తేజ్ తెలిపారు.

## రేషన్ సన్నబియ్యం పంపిణి చేసిన ప్రభుత్వ విప్ అడ్లూరి



**చురకలు,విలేఖరి,వెల్గటూర్,ఏప్రిల్ 8** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ సన్న బియ్యం పంపిణీ పథకం లో భాగంగా మంగళవారం మండల కేంద్రం వెల్గటూర్ రేషన్ షాపుల్లో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పేదలకు సన్న బియ్యం పంపిణి చేశారు. అనం తరం వెల్గటూర్ మండలానికి చెందిన 24 మంది లబ్ధిదారుల కు కళ్యాణ లక్ష్మీ చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు మండ ల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ దీక్షపరుల ఆధ్వర్యంలో అన్నదానం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 8** : జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామంలో హనుమాన్ దీక్షపరుల ఆధ్వర్యంలో గ్రామస్తులకు మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని గ్రామానికి చెందిన సుమారు 100 మంది భక్తులు హనుమాన్ దీక్షలను స్వీకరించారు. దీక్షల ముగింపు సందర్భంగా చివరి మంగళవారం హనుమాన్ దీక్ష పరుల ఆధ్వర్యంలో గ్రామస్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మానవసేవయే మాధవ సేవగా భావించి భగవంతుని ప్రసాదంగా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు దీక్షపరులు తెలిపారు.

# సన్న బియ్యం...లబ్ధిదారుల్లో సంతోషం...

**మొదటి పేజీ తరువాయి...** దొడ్డు వడ్లు పండించిన రైతులు తమ ధాన్యాన్ని మిల్లర్ల వద్దకు తీసికొని వస్తే సుముఖత చూపడం లేదు. ప్రస్తుతం జిల్లా కేంద్రంలో , అన్ని మండల కేంద్రాల్లో కలిసి మొత్తం 3 వేల 5 వందల వరకు బియ్యం దుకాణాలు ఉన్నాయి. ధరలు తగ్గిన నేపథ్యంలో బియ్యం దుకాణాల దారులు నిల్వలను తగ్గించుకుంటున్నారు. జిల్లాలో కోతలకు వచ్చే ప్రాంతాల్లో ఎప్పటికీ కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాక పోవడంతో గ్రామాల్లోకి వస్తున్న దళారులు ధాన్యాన్ని తక్కువ ధరకు కొంటున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**రెట్టింపైన సన్నాల సాగు...**

సన్న ధాన్యానికి ప్రభుత్వం రూ.500 బోనస్ ఇస్తుండడం తో



జిల్లాలో రైతులు సన్నాల సాగుకే ఇష్టపడుతున్నారు. ప్రస్తుతం ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 6.80 లక్షల ఏకరాల్లో వరి సాగవుతుండగా ,ఇందులో 52 శాతం అంటే 3.53 లక్షల ఏకరాల్లో సన్నా లు సాగవుతున్నట్టుగా వ్యవసాయ శాఖ అంచనా. దొడ్డు బియ్యము కొనడానికి వ్యాపారులు అయిష్టం వ్యక్తం చేస్తుండడం తో రైతులు సన్నాల సాగుకే మొగ్గు చూపుతున్నారు.

**నాణ్యత,తూకం పరిశీలిస్తున్న అధికారులు..**

జిల్లాలో అడిషనల్ కలెక్టర్ బి.ఎస్.లత తో పాటు పౌర సరఫరా,ఉప తహసీల్దార్ల బృందాలు, తహశీల్దార్లు రేషన్ దుకాణాలకు వెళ్లి బియ్యం నాణ్యత,తూకంలను పరిశీలిస్తున్నారు. లబ్ధిదారులతో మాట్లాడుతూ వారి అభిప్రాయాలను సేకరిస్తున్నారు. బియ్యం నాణ్యత, తూకాల్లలో తేడా వస్తే డీలర్లపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

**శాశ్వత పథకం కావాలి.**

**హరి అశోక్ కుమార్ సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు....**

గతంలో ఎన్నడూ ఏ ప్రభుత్వం ఇవ్వని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ చేయడం దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఆదర్శనీయము. ఈ పథకం శాశ్వత పథకం కావాలి. చివరి లబ్ధిదారుడికి అందేలా రేషన్ దుకాణాలు తెరిచి ఉంచేలా ,వారికి బియ్యం కోటా తక్కువగా వస్తే వాటికి మళ్లీ పంపిణీ చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి

**మొదటి పేజీ తరువాయి...** కార్యకర్తలు కరీంనగర్ నియోజకవర్గాని కి సంబంధించి పదివేల మందికి తగ్గ కుండా బహిరంగ సభకు హాజరవుతా మని ఎమ్మెల్యే గంగులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో.. ఎమ్మెల్యే గంగులతో పాటు మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, బిఆర్ఎస్ నగరశాఖ అధ్యక్షులు చల్ల హరిశంకర్, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ రూరల్ మండల శాఖ అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, కొత్తపల్లి మండల శాఖ అధ్యక్షులు కాసారపు శ్రీనివాస్ గౌడ్,కొత్తపల్లి మున్సిపల్ మాజీ చైర్మెన్ రుద్ర రాజు, మాజీ ఎంపీపీలు తిప్పర్తి లక్ష్మయ్య, పిల్లి శ్రీలత- మహేష్, కరీం నగర్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్లు, పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ఏనుగు రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు,జిల్లా పరిషత్ మాజీ కోఆప్షన్ సభ్యులు జమీలుద్దీన్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు సాబీర్ భాష, దుర్షెడ్ ఫ్యాక్స్ చైర్మన్ తోట తిరుపతి, వైస్ చైర్మన్ నర్సయ్య,బిఆర్ఎస్నగర ప్రధాన కార్యదర్శి గడ్డంప్రశాంత్ రెడ్డి, బిఆర్ఎస్ మైనార్టీ నగర శాఖ అధ్యక్షులు మీర్ షౌకత్ అలీ, నియోజక వర్గ యువత ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నగర యువత మైనార్టీప్రధాన కార్యదర్శి నవాజ్ హుస్సేన్, మరియు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ల అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ యూత్ సభ్యుల తో పాటు నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేతల మధ్య ముదురుతున్న వివాదం

**మొదటి పేజీ తరువాయి...**పార్టీ ఫిరాయించిన నాయకులపై విమర్శలు గుప్పిస్తున్నారు.

**మాజీ మంత్రి వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించిన ఎమ్మెల్యే.....**

జైబాపు.... జైభీమ్..జైసంవిధాన్ యాత్రలో భాగంగా రేచపల్లి గ్రామంలో మాజీమంత్రి జీవన్రెడ్డి చేసిన వ్యాఖ్యల పై జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మంగళవారం ఘాటుగా స్పందించారు. ఎమ్మెల్యే డా.సంజయ్ మాట్లాడుతూ జీవన్రెడ్డి కూడా ఇతర పార్టీ నుంచే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారని గుర్తు చేశారు. జీవన్ రెడ్డి




వ్యాఖ్యలను ఆయన విచక్షణకే వదిలేస్తున్నానని, ఆయన అసహనంతో మాట్లాడుతున్నారన్నారు. జీవన్ రెడ్డి ఎంపిగా పోటీ చేసినప్పుడు ఎంతో మంది బిఆర్ఎస్ నాయకులను కాంగ్రెస్పార్టీలో చేర్చుకోలేదా అనిప్రశ్నించారు. ఇద్దరు ఎంపిపి, మున్సిపల్ చైర్మన్లు, 23 మంది సర్పంచులు, పిఏసిఎస్ చైర్మన్లు, డైరెక్టర్లను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నది నిజం కాదా అని ప్రశ్నించారు. ఇప్పుడు పార్టీల ఫిరాయింపులపై జీవన్ రెడ్డి ఎలా మాట్లాడుతారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం, పార్టీ పటిష్టత కోసం పార్టీ అధిష్టానం, సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వంతో కలసి పని చేయాలని ఆహ్వానించారని, జగిత్యాల నియోజక వర్గ అభివృద్ధి కోసం తాను సీఎం రేవంత్రెడ్డి ప్రభుత్వంతో కలసి పని చేస్తున్నారన్నారు. మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఎన్నికలు వచ్చిన ప్రతిసారి తనకు ఇవే చివరి ఎన్నికలు అని చెబుతున్నప్పుడు పార్టీ కూడా భవిష్యత్తు నాయకులను తయారు చేసుకుంటుందన్నారు.

## అంగన్వాడి సెంటర్లో పోషణ పక్వాడ్



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 8** : జగిత్యాల పట్టణంలోని అర్బన్ 3 అంగన్వాడీ కేంద్రాలలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్వరూప రాణి పాల్గొని మూడు, నాలుగు నెలల గర్భిణీల నమోదు, వెయ్యి రోజుల ప్రాముఖ్యత లో భాగంగా గర్భస్థ శిశువు నుండి పిల్లల పుట్టిన రెండు సంవత్సరాల వరకు వెయ్యి రోజులు అంటారని వివరించారు. ఈ వెయ్యి రోజులలో పిల్లల అభివృద్ధి పెరుగుదల గూర్చి 80 శాతం పిల్లలలో జరిగే అభివృద్ధిలను వివరించారు. ఈ సందర్భంగా పిల్లలు, గర్భిణీల బరువులు నమోదు చేశారు. గర్భిణీల ఆరోగ్యం పట్ల వారి భర్తలకు, అత్తలకు అవగాహన కల్పించి వారితోనే పోషణ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ స్వరూప రాణి అంగన్వాడీ టీచర్లు రిజ్వానా బేగం, తిరుమల దేవి వార్డులోని తల్లులు, భర్తలు, అత్తలు, పిల్లలు పాల్గొన్నారు.

## హనుమాన్ విజయయాత్ర విజయవంతం చేయాలి

**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 8** : ఈ నెల 10వ తేదీ గురువారం ధర్మపురి పట్టణంలో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించే వీర హనుమాన్ విజయ యాత్ర( శోభాయాత్ర ) ను విజయవంతం చేయాలని భజరంగ్ దళ్ నాయకులు కోరారు. మంగళవారం నాయకులు మాట్లాడుతూ శివాజీ విగ్రహం నుండి ప్రారంభమై పట్టణ పురవీధుల గుండా తిరిగి హనుమాన్ విగ్రహం వద్ద ముగుస్తుందని, శోభాయాత్రలో ధర్మపురి పట్టణ మరియు పరిసర గ్రామాల నుండి హిందూ బంధువులను, హనుమాన్ స్వాములకు తరలి రావాలని పిలుపునిచ్చారు. విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు బోయిని పద్మాకర్ బజరంగ్దళ్ జిల్లా సంయోజక్ కల్లెడ రోహిత్ కుమార్ లు పాల్గొని మార్గదర్శనం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్లం దుర్గాప్రసాద్, కస్తూరి రాజన్న, ఎలగందుల బుచ్చన్న, వెలగందుల రవి, గాదె లక్ష్మణ్ ఇరిశెట్టి మనీష్ ఆసం సురేష్, ముత్తినేని రాజేష్ అంబటి లక్ష్మణ్, జంగ్లీ రాజేందర్, శ్రీనివాస్ దివిటి శ్రీకాంత్ భోగ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదిపై దాడికి మెట్‌పల్లి కోర్టులో న్యాయవాదులు నిరసన

**చురకలు ప్రతినిధి,మెట్‌పల్లి,ఏప్రిల్ 08 :** హైదరాబాద్, నాంపల్లి క్రిమినల్ కోర్టుకి చెందిన న్యాయవాది ముజాబ అలీ పై దాడికి నిరసనగా మెట్ పల్లి కోర్టులో న్యాయవాదులు మంగళవారం విధుల్ని బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, వృత్తి రీత్య తమ పని తాము చేసుకునే న్యాయవాదులపై అకారణ దాడులు జరగడం శోచనీయం అన్నారు. న్యాయవాదులపై దాడులకు పాల్పడే వారిపై కఠినచర్యలు తీసుకునేలా ప్రస్తుత చట్టాల్ని మార్చాల్సిన



అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యక్షులు తోగిటి రాజశేఖర్, ప్రధాన కార్యదర్శి పసునూరి శ్రీనివాస్,కోశాధికారి పడిగెలా శ్రీనివాస్, క్రీడా కార్యదర్శి బిగుల్లా శంకర్, సాంస్కృతిక కార్యదర్శి మెడిచెల్మల సుమలత, మహిళా ప్రతినిధి ఆకుల మానస,ఈసి మెంబర్లు,కట్టా నర్సాగౌడ్, ఓగులపు శేఖర్, మన్నె గంగాధర్, గజ భీంకార్ వెంకటేష్, గురిజెల గోపి, సీనియర్ న్యాయవాదులు వడ్డేపల్లి శ్రీనివాసన్, కోటగిరి వెంకటస్వామి, గడ్డం శంకర్ రెడ్డి, ఏలేటి రామ్ రెడ్డి, బోడ లక్ష్మణ్, దయాకర్ వర్మ, దయ్య రాజారం, పుప్పాల రాంభూపాల్, పుప్పాల భానుమూర్తి, బీవి రమణ, బద్దం లక్ష్మా రెడ్డి, వేముల సునీల్ కుమార్, బక్కూరి రమేష్, తునికి వేణు గోపాల్, రాంపల్లి జగన్, బర్ల సంతోష్, నేరెళ్ల శ్రీధర్, ఆకుల ప్రవీణ్,మగ్గిడి హరిభూషన్, వెల్మల స్వప్న రావు, అనిరుద్, వంగ వేణు, సంగం సాగర్, కోల అశోక్,మోరపు చిరంజీవి, చింతకుంట శంకర్ ఉన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**-కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఏప్రిల్ (08) :** రాజ్యాంగ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గం ఇంచార్జ్ జువాడి నరసింహారావు అన్నారు జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం అమ్మకాపేట గ్రామం లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర అమ్మకాపేట గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు విచ్చేశారు. ఈ సందర్భంగా జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నర్సింగరావు మాట్లాడుతూ రాజ్యాంగాన్ని అత్యంత పవిత్రమైనదిగా ప్రపంచంలోనే గొప్ప రాజ్యాంగంగా భావిస్తామని సార్వభౌమత్వ సామ్యవాద లౌకిక ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యాంగ నిర్మించుకోవడానికి సాంఘిక ఆర్థిక రాజకీయ న్యాయాన్ని ఆలోచన భావ




ప్రకటనను అంతస్తులును అవకాశాల్లోనూ మానవత్వాన్ని కల్పించడానికి కులమత ప్రాంత వర్మ లింగ ధనిక పేద లాంటి ఏ రకమైన భేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు బాధ్యతలు రాజ్యాంగ కల్పించిందని ఇటీవల పరిమాణాలు రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సమాజంలో అసాధ్యులే నెలకొల్పుతున్నాయని విభేదాలు సృష్టిస్తూ రాజకీయం మన గాడ కోసం విద్వేషాలు రెచ్చగొడుతున్నాయన్నారు ఇలాంటి తరుణంలో శాంతి అహింసను మూల సూత్రాలుగా మనకు బోధించే మహాత్ముడి స్ఫూర్తిగా మనసులంతా ఒకటే అంటూ రాజ్యాంగంలో అందరికీ సమాన హక్కులు కల్పించడానికి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాలను అమలు చేస్తూ రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి చిత్తశుద్ధితో అంకితభావంతో అహర్నిశలు కృషి చేయాలన్నారు రాజ్యాంగాన్ని రచించింది కాంగ్రెస్ పార్టీ అని ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని రాజ్యాంగాన్ని పరిరక్షించేది కూడా కాంగ్రెస్ పార్టీ యేనన్నారు అలాంటి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న జై బాబు జై భీమ్ జై సమ్మిదాన కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని కాబట్టి ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామంలో ర్యాలీ నిర్వహించాలన్నారు కాంగ్రెస్ పార్టీ అంటేనే పేద ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం కృషి చేసే పార్టీ అని అన్నారు కాంగ్రెస్ పార్టీ చేపట్టి అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు సైనికుల్లా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీం పట్నం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడ శ్రీకాంత్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దుదిగం గంగాధర్,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు క్యాతం తిరుపతి రెడ్డి,మాజీ ఎంపీపీ నేరెల్ల దేవేందర్, రాజేశ్వర్ రెడ్డి,వార్డు మెంబర్లు ఫోరం అధ్యక్షుడు ఒద్దే సోమేష్,మాజీ మండల అధ్యక్షులు కాశిరెడ్డి భాస్కర్ రెడ్డి, గడ్డం శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచులు లక్కం నర్సక్క, లింగంపెల్లి గంగాధర్, నల్ల రమేష్, సోమ ప్రభాకర్ మాజీ ఎంపీటీసీ లు పొనకంటి వెంకట్,జలేశ్,మహేష్, ఎఎంసి డైరెక్టర్లు తిప్పిరీ అశోక్,దామెర శ్రీను, బూస రాజేశ్వర్,రావుల గణేష్, ముక్కెర వేణుగోపాల్ యాదవ్, వేముల శ్రీనివాస రావు,గడ్డం శంకర్ రెడ్డి,పెంట లింబద్రి, నాంపల్లి వెంకటాద్రి,కాస ప్రశాంత్,రెబ్బటి శేఖర్, మీబండి రాజేశ్, నల్ల రామరాజు, వాల్గొట్ నరేష్, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కమిషనర్‌ను సన్మానించిన నాయకులు



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 8 :** ఆస్తిపన్ను వసూళ్లలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ అవార్డు,ప్రశంసాపత్రాన్ని మెట్పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్ అందుకోగా మంగళవారం మెట్పల్లి పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ టి. మోహన్, ఆర్ఎస్ఐ అక్షయ్ ను నాయకులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అబ్దుల్ జాకీర్, జాజుల రాజగోపాల్, బుర్ర మహేందర్, రమేష్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 8 :** జగిత్యాల బులియన్ మార్కెట్ నూతన కార్యవర్గం ఇటీవలే ఎన్నిక కాగా మంగళవారం అధ్యక్షుడు వంగల మురళి ఆధ్వర్యంలో కమిటి సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చంద్ర శేఖర్, కోశాధికారి ఇల్లందుల రవి,నాయకులు తుమ్మనపెల్లి ప్రకాష్, ప్రసాద్, గంగాధర్, గట్టు వామన్, మోత్కురుగంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించలేదు

**-జగిత్యాల జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రావు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం ఎప్రిల్ (08) :** విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సహించలేదని జగిత్యాల జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వేణుగోపాల్ రావు అన్నారు. మంగళవారం జిల్లాలోని ఇబ్రహీంపట్నం మండలం గోధుర్, ఇబ్రహీంపట్నం గ్రామలలోని పశు వైద్యాశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్బంగా భారత పశు గాణన గురించి పశువైద్య సిబ్బంది కి తగిన సూచనలు చేశారు. సక్రమంగా వేదులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమం లో మండల పశు వైద్యాధికారి డా, శైలజ, పశు వైద్య సిబ్బంది జమున, రవితేజ, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



**చురకలు విలేకరి, బీర్పూర్, ఏప్రిల్ 8 :** బీర్పూర్ మండలంలోని తుంగూరు గ్రామానికి చెందిన పలువురు లబ్దిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను మంగళవారం కాంగ్రెస్ నాయకులు గుడిసె జితేందర్ యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పూడురి శంకర్ కు రూ.38 వేల, పూడురి పద్మకు రూ.32 వేల, గట్ల సుశీలకు రూ.21 వేల, బండారి ప్రభాకర్ కు రూ.24 వేల, గుంజి రవివర్మకు రూ.16వేల, ఆవునూరి రజితకు రూ.58వేల విలువ గల చెక్కులను అందించారు. చెక్కుల మంజూరుకు కృషి చేసిన మాజీ మంత్రి జీవన్ రెడ్డికి లబ్దిదారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ పూడురి రమేష్, నాయకులు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# నిందితులను కఠినంగా శిక్షించాలి



**చురకలు విలేకరి, బీర్పూర్, ఏప్రిల్ 8 :** జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్.అంబేద్కర్ విగ్రహాన్ని అవమాన పర్చిన నిందితులను కఠినంగా శిక్షించాలని మండల అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు పూడూరి శోభవ్ అన్నారు. మంగళవారం సారంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపి మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ విగ్రహాన్ని అవమాన పర్చిన నిందితులను వెంటనే గుర్తించి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లక్ష్మిరాజం, మహేష్, ప్రవీణ్, ధర్మయ్య, మల్లయ్య, రవీందర్, లచ్చయ్య, మనోహర్, హరీష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# కోఆర్డినేటర్ల నియామకం

**చురకలు విలేకరి, ధర్మపురి, ఏప్రిల్ 8 :** జై బాపు జై భీమ్ జై సంవిదాన్ కార్యక్రమానికి సంబంధించి జగిత్యాల జిల్లాలోని జగిత్యాల, ధర్మపురి,చొప్పదండి,వేములవాడ,కోరుట్ల నియోజకవర్గాల మండలాలకు కోఆర్డినేటర్లను ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే, జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం నియమించారు. ఈ సందర్బంగా బీర్పూర్ సంగనబట్ల దినేష్, జగిత్యాల టౌన్ తిరుపతి రెడ్డి, జగిత్యాల అర్బన్ వేముల సుభాష్, జగిత్యాల రూరల్ బుర్ర రాములు గౌడ్, సారంగపూర్ ముస్కు నిశాంత్ రెడ్డి, రాయికల్ శైలందర్ రెడ్డి, ధర్మారం రాంచందర్ రెడ్డి, ధర్మపురి రాజేందర్, బుగ్గరం గంగాధర్, వెల్గటూర్ రవీందర్ రావు,గొల్లపల్లి మోహన్,పెగడపల్లి సుభాష్, మల్లాపూర్ ఆనంద రెడ్డి, కోరుట్ల టౌన్ నారాయణ, ఇబ్రహీంపట్నం నాగరాజు,మెట్ పల్లి టౌన్,రమేశ్ రెడ్డి, కథలపూర్ శ్రీకాంత్, కోడీమ్యాల్ గంగాధర్, మల్లాపూర్ శ్రీనివాస్ రెడ్డి, కోరుట్ల రూరల్ నరేందర్ రెడ్డి, మేడిపల్లి అంజిరెడ్డి, భీమారం మండలాలకు లింగంలను విప్ లక్ష్మణ్ కుమార్ నియమించారు.

# ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలి

**-కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్**



**చురకలు విలేకరి, మెట్ పల్లి, ఏప్రిల్ 8 :** ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ అన్నారు.మంగళవారం కోరుట్ల పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్.లతతో కలిసి మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎండలు తీవ్రతరం అవుతున్న దృష్ట్యా కోరుట్ల, మెట్పల్లి మున్సిపాలిటీల్లో, నియోజకవర్గంలోని మండలాలు, గ్రామాల్లో ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నీటి సమస్య ఎక్కువ ఉన్న ప్రాంతాలను గుర్తించి సమస్యలను పరిష్కరించాలన్నారు. నీటి ఎద్దడి ఉండే ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేసి ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా చూడాలన్నారు. వాటర్ పైపులైన్ గ్యాప్స్, లీకేజీలను గుర్తించి మరమ్మత్తులు చేపట్టాలని, మిషన్ భగీరథ వాటర్ప్రెషర్ తక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి వాటిని నీరు ఎక్కువగా అందించేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో మెట్ పల్లి మున్సిపల్ కమిషనర్ టి.మోహన్, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ అల్లె మారుతి ప్రసాద్, మున్సిపల్ డీఈలు, మిషన్ భగీరథ అధికారులు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

**-ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**చురకలు విలేకరి, బుగ్గారం, ఏప్రిల్ 8 :** పేదల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో భాగంగా మంగళవారం బుగ్గారం మండలంలోని గంగాపూర్ గ్రామంలోని రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులు మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. గంగాపూర్ గ్రామంలోనీ సామాన్య కుటుంబానికి చెందిన రెంటెం మల్లయ్య నివాసంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన సన్నబియ్యంతో వండిన భోజనాన్నీ మండల నాయకులతో కలిసి తిని మల్లయ్య కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా సంతోషంగా ఉందని,ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలియజేసారు. అర్హులైన ప్రతి పేదవారికి కొత్త రేషన్ కార్డులను కూడా త్వరితగతిన అందజేసే విధంగా ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని,పది సంవత్సరాలు అధికారంలో ఉన్న గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ పాలకులు పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయలేదని, ఈ రోజు దరఖాస్తు చేసుకున్న ప్రతి పేదవారికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేస్తామని,కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే 500లకు గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేసామని పేర్కొన్నారు.,పెద వారికి పంపిణీ చేసే సన్న బియ్యం పంపిణీ విషయంలో అధికారులు ఎక్కడ నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల సుభాష్, తహసీల్దార్ అబ్దుల్ మజీద్, అధికారులు,మాజీ ఎంపీటీసీలు,మాజీ సర్పంచులు,సిగిరి అంజిత్,రెంటం శ్రీధర్,అడ్డగట్ల సుభాష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిరంతర పర్యవేక్షణతోనే తల్లి, బిడ్డల ఆరోగ్యం



**-ఐసిడిఎస్ సూపర్వైజర్ కవిత రాణి**

**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 8 :** నిరంతర పర్యవేక్షణ ఆరోగ్య సలహాలు పొందడం ద్వారా గర్భిణీలు, పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని ఐ సి డి ఎస్ జగిత్యాల అర్బన్ సూపర్వైజర్ కవిత రాణి అన్నారు. పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మంగళవారం పట్టణంలోని జంబిగద్దె అంగన్వాడీ కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గర్భిణీల బరువు, ఎత్తు, జబ్బ కొలత తీసుకొని వారి ఆరోగ్య పరిస్థితిని అంచనా వేసి తగిన సలహాలు అందజేశారు.గర్భిణీ అయినప్పటి నుండి బిడ్డకు 2 సంవత్సరాలు వచ్చే వరకు గల మొదటి వెయ్యి రోజుల ప్రాముఖ్యత, తీసుకోవలసిన జాగ్రత్తలు సూపర్వైజర్ కవిత రాణి తల్లులకు వివరించారు.2 సంవత్సరాల లోపు పిల్లల గ్రోత్ మానిటరింగ్ ద్వారా వారి ఆరోగ్య పరిస్థితిని తల్లులకు వివరించారు. పోషణ్ పక్వాడ కార్యక్రమం ఈనెల 8 నుండి 22 వరకు ప్రతి అంగన్వాడి కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని సూపర్వైజర్ వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు నీలవేణి, దయావతి, యతీశ్వరి, రజిని, శివ ప్రియ, కళావతి, రామలక్ష్మి, మమత తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికాహారంపై అవగాహన



**చురకలు విలేకరి,మెట్పల్లి, ఏప్రిల్8 :** గర్భిణీలు, బాలింతలు సరైన సమయంలో పౌష్టికాహారం తీసుకోవాలని దానికి సంబదించిన పోషక పదార్థాలపై అంగన్వాడీ సూపర్వైజర్ షమీ సుల్తానా అవగాహన కల్పించారు. మంగళవారం పోషన్ పక్వాడ కార్యక్రమాల్లో భాగంగా మెట్ పల్లి మండలంలోని ఆరపేట్ గ్రామంలో సిడిపిఓ మణేమ్మ ఆద్వర్యంలో గర్భిణీలకు,బాలింతలకు పౌష్టికాహారంపై అవగాహన కల్పిస్తూ కిచెన్ గార్డెన్స్ ప్రాముఖ్యత గురించి వివరిస్తూ బాలమృతం ప్రాముఖ్యత అందులో ఉండే విటమిన్స్ గురించి తల్లులకు వివరించారు. చిన్నపిల్లల పెరుగుదల , ఎత్తులు,పరిశుభ్రత,వ్యక్తిగత పరిశుభ్రత పై తక్కువ ధరలతో ఎక్కువ పోషకాలు లభించే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు తీసుకోవాలని పిల్లల తల్లులకు సూచించారు.అనంతరం ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాల పై కుటుంబ నియంత్రణ పై అందరికీ అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు రాజేశ్వరి, సరోజ, భూలక్ష్మి ఆశకార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 8 :** జగిత్యాల పట్టణంలోని 18వ వార్డుకు చెందిన జంగిలి శ్రీజకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన రూ. 16వేల విలువ గల చెక్కును మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ లబ్దిదారురాలి కుటుంబసభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రభాత్ సింగ్ ఠాకూర్, శరత్ రావు, రవిశంకర్, మిల్కూరి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన నూతన కార్యవర్గం



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 8 :** ఇటీవలే జగిత్యాల బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక కాగా మంగళవారం అధ్యక్షుడు రాచకొండ శ్రీరాములు ఆధ్వర్యంలో కమిటి సభ్యులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.సంజయ్ నూతన కార్యవర్గాన్ని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కమిటి సభ్యులు ఎమ్మెల్యే డా.సంజయ్ ను శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సిరిపురం మహేంద్రనాథ్, ప్రధాన కార్యదర్శి అందే మారుతి, సంయుక్త కార్యదర్శి నర్సయ్య, కోశాధికారి ప్రదీప్ కుమార్, లైబ్రరీ సెక్రటరీ మానాల వెంకటరమణ. మహిళ ప్రతినిధి పదాల రాధ, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ సెక్రటరీ సురేష్, కార్యవర్గ సభ్యులు, మాజీ ఏఎంసి చైర్మన్ దామోదర్ రావు, మాజీ కౌన్సిలర్ కూసరి అనిల్, నాయకులు ఎర్ర నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేకు తీర్థ ప్రసాదాలు అందజేత



**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 8 :** జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ రామమందిరం ఆలయ కమిటి సభ్యులు, అర్చకులు మంగళవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా శ్రీరామనవమి సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి, తీర్థ ప్రసాదాలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అశోక్రావు, ఈవో సురేందర్, డైరెక్టర్లు, గోపాలకృష్ణ, చుక్క మహేందర్, డా. వేణుగోపాల్ రెడ్డి,అర్చకులు రంజిత్కుమారాచార్య, నాయకులు రవీందర్రావు, శరత్ రావు, ప్రభాత్ సింగ్ ఠాకూర్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్లుల ఎల్లమ్మ హుండీ లెక్కింపు



**చురకలు విలేకరి, మెట్పల్లి, ఏప్రిల్ 8 :** మెట్ పల్లి మండలంలోని వెల్లుల ఎల్లమ్మ దేవాలయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం హుండీ లెక్కింపు జరిపినట్లు కార్యనిర్వహణ అధికారి కాంతరెడ్డీ పేర్కొన్నారు. మంగళవారం జాతర అనంతరం హుండీ లెక్కింపులో భాగంగా వివిధ సేవా టిక్కెట్లు ద్వారా రూ.26,004 రాగా, మిశ్రమ వెండి 12గ్రాములు వచ్చినట్లు తెలిపారు. దేవాదాయ శాఖ సిబ్బంది అనిల్ రావు, రవికుమార్,మల్లేశం, మహేష్,అంజయ్య ఉన్నారు.

# ఇస్రో యువికాకు ముగ్గురు విద్యార్థులు ఎంపిక

**-డి ఈ ఓ మాధవి**







**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మార్చి 8 :** ఇస్రో యువికాకు పెద్దపల్లి జిల్లా నుండి ముగ్గురు విద్యార్థుల ఎంపిక,ఒకే పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థినుల ఎంపికపట్ల డి.ఇ.ఓ మాధవి తెలిపారు.భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యువ శాస్త్రవేత్త కార్యక్రమంకు జిల్లా నుండి 3 విద్యార్థులు ఎంపికైనట్లు జిల్లా విద్యాశాఖాధికారి డి.మాధవి మంగళవారం తెలిపారు.పెద్దపల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాగినేడుకు చెందిన భౌతిక రస్తానశాస్త్ర ఉపాధ్యాయుడు కె.జగదీశ్వర్ రెడ్డి పర్యవేక్షణలో పోలవేణి సాత్విక,పడాల సిరివెన్నెల అలాగే పాలకుర్తి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కన్నాల భౌతిక రసాయనశాస్త్ర ఉపాధ్యాయుడు బి.రవినందన్ రావు మార్గదర్శనంలో తోడేటి సాయివర్షితలు గత నెలలో ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోగా వారు ముగ్గురు యువికా–2025కు ఎంపికైనట్లు (ఇస్రో అధికార వర్గాలు 350మందితో విడుదల చేసిన మొదటి జాబితాలో చోటు)డి.ఇ.ఓ పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా 28 రాష్ట్రాలు,8 కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన అన్నీ యాజమాన్యాల పాఠశాలల నుండి వేలాది మంది 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు గత మాసం 23వ తేదీ వరకు ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకున్నారు.మన రాష్ట్రం నుండి ఈ సారి 12 మంది విద్యార్థులు ఎంపికవగా ఉమ్మడి జిల్లా నుండి ఎంపికైన ముగ్గురు పెద్దపల్లికి చెందిన వారు కావడం గమనార్హం.గత ఏడాది రాగినేడు ఉన్నత పాఠశాలకు చెందిన రంగు కీర్తన ఎంపికై జిల్లా పేరును ఇనుమడింపజేయగా ఈసారి అదే పాఠశాల నుండి ఒకే తరగతికి చెందిన ఇరువురు ఎంపికై జాతీయ స్థాయిలో రికార్డ్ సృష్టించినారు. ఈ 3గురు విద్యార్థులు వచ్చే మే నెలలో ఇస్రోకు చెందిన 7 పరిశోధనా కేంద్రాల్లో ఒక చోట అంతరిక్ష సాంకేతికత,అనువర్తనాలపై రెండు వారాల ఆవాస శిక్షణా కార్యక్రమంలో పాల్గొనున్నట్టు డి.ఇ.ఓ తెలిపారు.జిల్లా నుండి ముగ్గురు విద్యార్థినిలు ఈ శిక్షణకు ఎంపిక కావడం పట్ల ఉపాధ్యాయవర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.ఎంపికైన విద్యార్థులను,గైడ్ టీచర్లను డి.ఇ.ఓ డి.మాధవితో పాటు డి.ఎస్.ఓ, సమగ్ర శిక్ష సమన్వయకర్తలు పి.ఎం. షేక్,సిహెచ్ మల్లేష్ గౌడ్, జి.కవిత, అజీం,మండల విద్యాధికారులు టి.సురేంద్ర కుమార్, టి.విమల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ ఆగయ్య,జె.కమలాకర్ రావులు మంగళవారం వేర్వేరు ప్రకటనల్లో అభినందించారు.

# గరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు

**-భక్తులకు అన్నదానం**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 08 :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలంలోని నారాయణ పూర్ గ్రామంలో మంగళవారం ఉదయం గరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు కనుల పండుగగా జరిగింది గరుడ విగ్రహాన్ని రథంపై ఉంచి రథం బలిని అర్చకులు నవీన్ చారి వేణు గోపాల చారి మనోహరా చారి నిర్వహించారు శ్రీ సీతారామచంద్ర స్వామి ఉత్సవ విగ్రహాలను గరుస్మంతునిపై ఉంచి ఊరేగించారు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని సేవించుకున్నారు వచ్చిన భక్తులకు మాజీ సర్పంచ్ నిమ్మ లక్ష్మీనారాయణ రెడ్డి అన్నదానం చేశారు ఆలయంలో ఉదయం నిత్య హవనం నివేదన తీర్థ గోష్టి జరిగింది హెూమం మంత్రపుష్పం తీర్థప్రసాద వితరణ జరిగాయి మహిళా భక్తులు పాటలు పాడుతూ కోలాటం ఆడుతూ భక్తులను అలరించారు హనుమాన్ స్వాములు స్వామివారి రథం ఎదుట ప్రత్యేక కీర్తనలను ఆలపించారు ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ చైర్మన్ మోతే లక్ష్మారెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య లద్దనూరు హనుమాన్లు నిమ్మ సుధాకర్ రెడ్డి భక్తులు పాల్గొన్నారు.

## వాణిజ్య పన్నుల శాఖలో జూనియర్ అసిస్టెంట్,

# సీనియర్ అసిస్టెంట్లకు వెంటనే బదిలీలు చేపట్టండి

**-రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ కమిషనర్‌కు టి సి టి ఎన్జీవోస్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి**

**చురకలు విలేఖరి,హుజురాబాద్, ఏప్రిల్, 08 :** రాష్ట్రంలో వాణిజ్య పనుల శాఖలో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్లు మరియు సీనియర్ అసిస్టెంట్లకు ఏడు సంవత్సరాల నుండి బదిలీలు లేక ఉద్యోగులు మానసికంగా కుమిలిపోతున్నారు కనుక వారిని వెంటనే బదిలీలు చేపట్టాలని మంగళవారం రోజు తెలంగాణ రాష్ట్ర వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ వరంగల్ డివిజన్ అధ్యక్షులు కే గోపి కిషోర్ ఉద్యోగ సంఘ నాయకులు బొంబాయి రమేష్ కె జగదీష్ ఎం ఎం శర్మ తో కలిసి తెలంగాణ వాణిజ్య పనుల శాఖ కమిషనర్ కె హరితకు కలిసి రిప్రజెంటేషన్ అందజేయడం జరిగింది ఈ శాఖలో కొన్ని సంవత్సరాల నుండి జూనియర్ అసిస్టెంట్ మరియు సీనియర్ అసిస్టెంట్లకు బదిలీలు లేక ఉద్యోగులు ఎన్నో రకాల ఇబ్బందులు గురి అవుతున్నారు కావున చాలామంది అనారోగ్యాలకు గురి అయి ఇబ్బంది పడుతున్నారు కొంతమంది రెండు సంవత్సరాల లోపు పదవి విరమణ చేసే ఉద్యోగులు కూడా ఇంకా ఎప్పుడు మా బదిలీలు జరుగుతాయని



ఉద్యోగ సంఘ నాయకులకు అడుగుతున్నారు కనుక వీరి యొక్క సమస్యలను పరిష్కరించాలని దృష్టితో ఈరోజు వాణిజ్య పనుల శాఖ కమిషనర్ కే హరిత దృష్టికి తెలంగాణ వాణిజ్య పనుల శాఖ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం పక్షాన రిప్రజెంటేషన్ అందించటం జరిగింది ఉద్యోగుల సమస్యల పరిష్కారం కొరకు నా వంతు కృషి చేస్తానని కమిషనర్ కే హరిత ఉద్యోగ సంఘ నాయకులకు హామీ ఇచ్చినారు

# అపరిచిత వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే 100 నెంబర్‌కు డయల్ చేయాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 8 :** గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు సంచరిస్తే 100 నెంబర్ కు డైల్ చేయాలి అని షీ టీమ్ ఇన్చార్జి ఎస్ఐ లావణ్య అన్నారు.రామగుండం సి.పి ఆదేశాల మేరకు, అంతర్గాన్ లోని కేజీబీవీ స్కూల్ లో షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఎస్ ఐ లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు స్నేహలత, సురేష్, మౌనిక మరియు ఎస్ ఓ కల్పన మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎం రిలిఫ్ ఫండ్ చెక్కులు పంపిణి

**-మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 08 :** సి ఎం రిలిఫ్ ఫండ్ చెక్కులు నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి అన్నారు.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సీఎం రిలీఫ్ ఫండ్ కు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎల్లారెడ్డిపేట కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చెన్ని బాబు,మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చెక్కులు అందజేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గుండాడి రామ్ రెడ్డి.జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గిరిధర్ రెడ్డి, నాయకులు బండారి బాల్రెడ్డి, గుర్రపు రాములు. పందిర్ల శ్రీనివాస్ గౌడ్, మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫిక్. పుల్లయ్య గారి తిరుపతి గౌడ్. మిరియాల్ కార్ చందు, అంతేర్పుల గోపాల్, మహిళా మండల ప్రధాన కార్యదర్శి బుర్క జ్యోతి,సోషల్ మీడియా మండల అధ్యక్షుడు భీపేట రాజ్ కుమార్ కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులు తాగునీటి సమస్యలు పట్టించుకోరా ....,?

**-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 8 :** మంథని మున్సిపల్ అధికారులు తాగునీటి సమస్యలు పట్టించుకోవాలని, తక్షణమే నీటి కొరత లేకుండా తీర్చాలని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పోతరవేని క్రాంతి కుమార్ మంగళవారం ఒక్క ప్రకటనలో డిమాండ్ చేశారు. ఇప్పుడిప్పుడే ఎండలు మొదలవుతున్న సందర్భంలో వచ్చే వేసవికాలం దృష్ట్యా అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయాలని ఆయన కోరారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఆరవ వార్డు బోయినపేటలో మిషన్ భగీరథ నీళ్లు రావడంలేదని ఆయన ఆరోపించారు ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఖాళీ బిందెలతో మున్సిపల్ ఆఫీస్ ప్రాంగణంలో నిరసన వ్యక్తం చేస్తామని ఆయన తెలిపారు.

# ఎల్లారెడ్డి పేట, గంభీరావు పేట్ మండలాల్లో వాటర్ షెడ్ యాత్ర

**-జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి శేషాద్రి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 08 :** ఏప్రిల్ 15న ఎల్లారెడ్డి పేట & గంభీరావు పేట్ మండలాల్లో వాటర్ షెడ్ యాత్ర నిర్వహించడం జరుగుతుందని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు.ప్రధానమంత్రి కృషి సమాన్ యోజన 2.0 లో భాగంగా వాటర్ షెడ్ ప్రాముఖ్యత పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని , అందులో భాగంగా ఏప్రిల్ 15న ఉదయం ఎల్లారెడ్డి పేట మండలంలో ఉదయం 9 గంటల 30 నిమిషాలకు దేవుని గుట్ట తండా గ్రామంలో, మధ్యాహ్నం 2 గంటలకు గంభీరావు పేట మండలం మల్లా రెడ్డిపేట గ్రామంలో వాటర్ షెడ్ యాత్ర ఉంటుందని తెలిపారు.వాటర్ షెడ్ యాత్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో వాటర్ షెడ్ నిర్మాణ భూమి పూజ మొక్కల పెంపకం శ్రమదానం వంటి పలు కార్యక్రమాలు ఉంటాయని గ్రామీణ అభివృద్ధి అధికారి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఘనంగా భోగ్ బండారు కార్యక్రమం





**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 8 :** బంజారాల ముఖ్య పండుగలో భోగ్ బండారు ముఖ్యమైనది. దీన్ని రామగిరి మండలం సెంటినరీ కాలనీలోని వకీల్ పల్లె ప్లాట్లలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్ మహరాజ్, సమాజ ఉన్నతిలో సేవాలాల్ మహరాజ్ సేవలు మరువలేనివి,రామగిరి మండలం వకీల్ పల్లి ప్లాట్స్ లో ఘనంగా బోగ్ బండారో కార్యక్రమంలో పాల్గొన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ అన్నారు.రామగిరి మండలంలోని వకీల్ పల్లి ప్లాట్స్ లో బంజారా కులస్తులు మరియు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుగులోత్ ప్రవీణ్ కుమార్ అధ్వర్యంలో బోగ్ బండార్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మరియు రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రొద్ద బాపన్న,పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తోట చంద్రయ్య,మంథని నియోజవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు బర్ల శ్రీనివాస్ ముదిరాజ్,రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు కందే పోశం మరియు రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు హాజయ్యారు.ఈ సందర్భంగా మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ మాట్లాడుతూ గిరిజన సామాజిక వర్గం అభివృద్ధిలో సంత్ సేవాలాల్ మహారాజ్ పాత్ర చాలా కీలకం నిజాం సామ్రాజ్యాన్ని తన ఆధ్యాత్మిక శక్తితో గడగడా లాడించి పేరీ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన క్రాంతివీరుడు సేవాలాల్ మహరాజ్ అని అన్నారు.బంజారా ప్రజలు అత్యంత విశ్వాసం పాత్రులు అని బంజారా ప్రజల్లో అత్యధిక మంది గూఢచార వ్యవస్థలో పనిచేసేవారు అని నిజాం సామ్రాజ్యంలో గోల్కొండ కోటలో ప్రవేశించాలంటే భారీ తనిఖీల నడుమ లోపేట ప్రవేశానికి వదిలే వారు, వాటిలో ఒకటి ధార్వాజ పేరును బంజారా ధార్వాజగా పేరు పెట్టి ఎటువంటి తనిఖీలు నిర్వహించకుండా కోటలోనికి కేవలం బంజారా ప్రజలకు మాత్రమే ఇ అవకాశం ఉండేది అని అంతటి నమ్మకస్తులు ఈ బంజారా ప్రజలు అని మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ కొనియాడారు.బంజారా ప్రజలు విద్య, వైద్య, ఆధ్యాత్మిక, వైజ్ఞానిక రంగంలో ముందుకు సాగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాణోత్ చందు నాయక్, బంజార కుల పెద్ద మనిషి మలోత్ చంద్రయ్య,మాజీ ఎంపిటీసీ ముస్త్యాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తులసిరం, దాసరి శివ, అరెల్లి కొమరయ్య, అట్టే తిరుపతి రెడ్డి,మండల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు నవీన్ మరియు మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, గిరిజన సంఘాల నాయకులు, సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని 90 సార్లు మార్చి రాజ్యాంగ పరిరక్షణ యాత్రలా ??

**-బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి క్రిష్ణారెడ్డి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 8 :** రాజ్యాంగాన్ని 90 సార్లు సవరించిన కాంగ్రెస్ పార్టీ జై భీమ్ జై సంవిధాన్ అంటూ ర్యాలీలు నిర్వహించడం నూరు ఎలుకలు తిన్న పిల్లి హాజ్ యాత్ర చేసిన చందంగా ఉందని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి విమర్శించారు .నేడు బోయిన్ పల్లి మండలం కేంద్రం లోని ఒక సామాజిక భవనంలో బిజెపి మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురాం ఆధ్వర్యంలో నిర్వహించిన బిజెపి ముఖ్య కార్యకర్తల సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి ఏనాడూ భారత రాజ్యాంగాన్ని గౌరవించిన చరిత్ర లేదని స్వార్థ రాజకీయాల కోసం దేశంలో ఎమర్జెన్సీ విధించి పౌరుల ప్రాథమిక హక్కులను రద్దు చేసిన ఘన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉన్నదని తన అభిప్రాయాలతో విభేదించిన వాళ్లను జైళ్లలో బంధించి పత్రికా స్వేచ్ఛను సెన్సార్ చేసిన కాంగ్రెస్ పార్టీ నేడు రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకొని పర్యటనలు నిర్వహించడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని కాంగ్రెస్ నాయకులు గ్రహిస్తే మంచిదని హిత బోధ చేశారు.స్థానిక సంస్థలైన, గ్రామ పంచాయతీలకు మండల జిల్లా పరిషత్ లకు మున్సిపాలిటీలకు ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఎన్నికల నిర్వహించాలని రాజ్యాంగంలో రాసి ఉందని గ్రామపంచాయతీ పాలక వర్గాల సమయం ముగిసినప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా రాజ్యాంగాన్ని ఎందుకు ఉల్లంఘిస్తున్నదో కాంగ్రెస్ పార్టీ ఈ సందర్భంగా ప్రజలకు వివరించాలని ఆయన డిమాండ్ చేశారు.రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల అను చితంగా వ్యవహరిం చిన నెహ్రూ ఆయన్ను క్యాబి నెట్‌లో న్యాయశాఖ మంత్రిగా కొనసాగకుండా ఇబ్బందులకు గురిచేసి మంత్రిగా రాజీనామా చేసే పరిస్థితులు ఎందుకు కల్పించారో కాంగ్రెస్ నాయకులు ప్రజలకు వివరించాలన్నారు. 1952,1954, రెండుఎన్నికలలో కూడా భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావిగా కీర్తించబడ్డ బాబాసాహెబ్ అంబేద్కర్ పై ఇంటర్ పాస్ కానటు వంటి వ్యక్తిని నిలబెట్టడమే కాక డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నియోజకవర్గం లో అంబేద్క ర్ను ఓడించాలని జవహ ర్లాల్ నెహ్రూ ఎన్నికల ప్రచారం నిర్వ హించిన విషయాన్ని సింగిరెడ్డి కృష్ణారెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు.తమకు తాము భారతరత్న బిరుదులు ఇచ్చుకు న్నటువంటి కాంగ్రెస్ ప్రధానులు జవహర్లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీలు, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ లాంటి మహా పురుషునికి భారతరత్న ఇవ్వక పోవడం యావత్ భారత ప్రజలను అవమానించడమేన న్నారు.పల్లె నుంచి ఢిల్లీ దాకా కాంగ్రెస్ పార్టీ తుడిచిపెట్టు కుపోతున్నాడంతో నేడు కాంగ్రెస్ పార్టీకి మహాత్మా గాంధీ, బాబాసాహెబ్ అంబేద్కర్, భారత రాజ్యాంగం గుర్తుకు రావడం ఆపదమొక్కులు తప్ప మరొకటి కాదని ఆయన ఎద్దేవా చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పరశురామ్ ఎడపల్లి, బీజేపీ జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నర్సింహా చారి, మాజీ మండల అధ్యక్షులు గుడి రవిందర్ రెడ్డి, sc మోర్చ మాజి మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు, obc మోర్చ మాజి మండల అధ్యక్షులు బొంగోని అశోక్ గౌడ్, అనెమల్ల మోహన్ బాబు, సీనియర్ నాయకులు స్వామికుమార్, కిరణ్ రజూరి, మిర్యాల శరత్ చంద్ర రెడ్డి, కందారపు వెంకటేశ్, జువెంతుల శ్రీనివాస్ రెడ్డి,బూత్ అధ్య క్షులు సొరంపల్లిరాజు,భోగోజి గంగాధర్ చారి, బ్రహ్మప్రసాద్, రామనుజం, రజినీకాంత్, సాయికుమార్, రంజిత్, రాజేశం,నాగరాజు,జగిరి వేణు, వినయ్ ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విరమణ పొందిన ఆర్మీ జవాన్‌కి ఘన సత్కారం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 08 :** రాచర్ల జూనియర్ కళాశాలలో విరమణ పొందిన ఆర్మీ జవాన్ పంతంగి రవి కుమార్ కు మంగళవారం గణ సత్కారం చేసారు. అత్యంత కీలక ప్రాంతంలో మరియు మంచు కొండల్లో మన దేశ సమగ్రతను మరియు రక్షణ కల్పించడంలో తను ప్రాణాలను సైతం లెక్కచేయకుండా బాధ్యతలను సుదీర్ఘంగా 22 సంవత్సరాలపాటు విజయవంతంగా పూర్తి చేసి పదవి విరమణ చేసినందున శ్రీ పంతంగి రవి కుమార్ గారిని రాచర్ల జూనియర్ కళాశాల యాజమాన్యం మరియు చైర్మన్, ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం సన్మానించి అభినందనలు తెలిపారు ఆయన చేసిన సేవలను కొనియాడారు ఇట్టి కార్యక్రమంలో రాచర్ల జూనియర్ కళాశాల యాజమాన్యం శ్రీమతి చేపూరి జయశ్రీ గారు, శ్రీ ఏలూరి రాజయ్య గారు,చైర్మన్ శ్రీ అయిత వెంకటేశ్వర్లు గారు, ప్రిన్సిపాల్ శ్రీమతి పసుపులేటి శైలజ అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుల పరామర్శ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 08 :** తంగళ్ళపల్లి మండలం అంకుశ పురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు సవనపల్లి బాలయ్య, బావ ఇల్లందుల భూమయ్య పది రోజుల క్రితం అనారోగ్యం తో ఇటీవల మృతి చెందాడు వారి కుటుంబాన్ని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు గుండా థామస్ మాదిగ పరామర్శించారు.ఆయన మాట్లాడుతూ పేద కుటుంబానికి చెందిన తన భార్య ఒక కుమారుడు కూతురు ఉన్నారు తన కుమారుడు జీవన ఉపాధి కొరకు ఆటో నడుపుతూ జీవిస్తున్నారు కాబట్టి ప్రభుత్వం వారి కుటుంబాని ఆదుకోవాలని కోరారు ఆయన వెంట దప్పు కళాకారుడు జిల్లా ఉపాధ్యక్షుడు పసుల దుర్గయ్య వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.

## సఫాయి కార్మికునిపై చర్యలు చేపట్టాలి



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 08 :** వాట్సాప్ గ్రూప్లో మాజీ సీఎం కేసీఆర్ ను కించపర్చుస్తూ రూపొందించిన వీడియో ప్రచారం చేసిన రామగిరి మండలం లోంకకేసారం జీపీ సఫాయి కార్మికుడు తిరుపతిపై శాఖ పరమైన చర్యలు చేపట్టాలని మంగళవారం కల్వచర్ల బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు జాపతి శేఖర్ సీనియర్ నాయకులు బోంకూరి పోచం, యాదగిరి ఓదేలు ఎంపీవో ఉమేష్ కు ఫిర్యాద్ చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో తిరుపతికి దళిత బంధు స్కీం ద్వార ట్రాక్టర్ కూడ మంజూరు కాగ తీసుకున్నాడని సదర్ వ్యక్తి లోంకకేసారం గ్రామంలో ఎండీ.మంజూర్ సైన్యం అనే వాట్సాప్ గ్రూప్లో ఉదయం 9 గంటల సమయంలో తమ అధినేత కేసీఆర్ పై దుష్ప్రచారం గల వీడియోను ప్రచారం చేసినట్లు ఎంపీవోకు ఇచ్చిన ఫిర్యాద్ లో పేర్కొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత

**చురకలు విలేఖరి వీణవంక ఏప్రిల్ 08 :** ఏఐసిసి ఆదేశాల మేరకు గ్రామ గ్రామాన జై బాపు,జై భీమ్,జైసంవిధాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర ను మంగళవారం కొండపాక, హిమ్మత్ నగర్ తదితర గ్రామాలలో నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. స్వాతంత్రం తీసుకువచ్చిన గాంధీజీ కలలుకన్న స్వరాజ్యాన్ని బీజేపీ విచ్ఛిన్నం చేస్తుందని,బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ ఆశయాలను బీజేపీ నాయకులు అవహేళన చేస్తున్నారని




వీటిని దృష్టిలో ఉంచుకుని కాంగ్రెస్ వాడ,వాడలా గ్రామ,గ్రామాన రాజ్యాంగ పరిరక్షణ యాత్రకు శ్రీకారం చుట్టిందని అన్నారు.ఈ పాదయాత్ర ద్వారా గ్రామ గ్రామాన ప్రజలకు బీజేపీ చేస్తున్న అరాచకాలను తీసుకెళ్లామని అన్నారు. రాజ్యాంగ పరిరక్షణ మనందరి బాధ్యత అది కాంగ్రెస్ తోనే సాధ్యమని అని, బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తుందని,పేదల రిజర్వేషన్లను రద్దు చేయాలని చూస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎక్కటి రఘుపాల్ రెడ్డి,ఎండిసాహెబ్ హుసేన్ ,గంగాడి తిరుపతి రెడ్డి, ఈదునూరి పైడి కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు సతీష్, ఉపాధ్యక్షుడు సాయిని రమేష్,మ్యడగోని శ్రీనివాస్ గౌడ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**- అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 8 :** ఈ నెల 14న జిల్లాకేంద్రంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్ అధికారులను ఆదేశించారు. అంబేద్కర్ జయంతిఉత్సవాలపైపలు ప్రజాసంఘాల నాయకులు, జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులతో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో కరీంనగర్ కలెక్టరేట్లో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్ మాట్లాడుతూ ఈ నెల 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ప్రభుత్వం తరపున ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రజా సంఘాలు, ఉత్సవ కమిటీ సభ్యులు జయంతి ఉత్సవాలపై తమ సలహాలను, సూచనలను ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జయంతి ఉత్సవాలకు ఘనంగా ఏర్పాటు చేయాలని, సాంస్కృతిక సారథి కళాకారులతో ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని కోరారు. అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యేలా చూడాలని, ప్రజాసేవలో ఉన్నవారికి అవార్డులు ఇవ్వాలని పలువురు సంఘాల నేతలు అడిషనల్ కలెక్టర్ ను కోరారు. సభ్యుల సలహాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని, ఉత్సవాలు ఘనంగా జరిగేలా చూస్తామని, సాంస్కృతిక బృందం కళాకారుల ప్రదర్శన ఏర్పాటు చేస్తామని అడిషనల్ కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జిల్లా ఎస్సి సంక్షేమ అధికారి పవన్ కుమార్, ఆర్డీవో మహేశ్వర్, ప్రజా సంఘాల నాయకులు, జయంతి ఉత్సవాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసానికి యూనియన్ బ్యాంక్ అవకాశం కల్పించాలి

**-బహుజన్ సమాజ్ పార్టీ వీర్నపల్లి మండల అధ్యక్షులు గజ్జెల ప్రశాంత్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 08 :** రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా వీర్నపల్లి మండలంలోని ఉమ్మడి అడవిపదిర, గర్జనపల్లి, వన్ పల్లి గ్రామాల ప్రజలకు యూనియన్ బ్యాంక్ కోనరావుపేట బ్రాంచ్ సెలెక్ట్ చేసుకునే ఆప్షన్ లేకపోవడం వల్ల ఆయా గ్రామాల ప్రజలు నష్టపోయే పరిస్థితి ఉందని బీఎస్పీ మండల అధ్యక్షుడు గజ్జెల ప్రశాంత్ కోరారు. గత ఎన్నో ఏళ్లుగా ఈ మూడు గ్రామాలకు సర్వీస్ బ్యాంక్ గా యూనియన్ బ్యాంక్ కోనరావుపేట ద్వారా ఎన్నో సేవలు ఇక్కడి ప్రజలు పొందారు అని అన్నారు. గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, మరియు రైతు పంట రుణాలు, మహిళా సంఘాల రుణాలు కూడా ఇచ్చిన దాఖలు ఉన్నాయి. కేవలం మండలంకు KDDCB, తెలంగాణ గ్రామీణ బ్యాంకు మాత్రమే ఉండడం మళ్ళీ సిరిసిల్లలో ఉన్న ICICI బ్యాంకు ఇవ్వడం వల్ల గతంలో బ్యాంకులతో అనుసంధానం ఉన్న బ్యాంకులు లేకపోవడం వల్ల నష్టపోయే ప్రమాదం ఉందని వాపోయారు. ఎక్కువ బ్యాంక్ లు ఇవ్వడం మూలంగా ఎక్కువ లబ్ధిదారుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని కోరారు. ప్రభుత్వం పెద్ద మనసుతో ఆలోచించి సాఫ్ట్వేర్ ను అప్డేట్ చేసి నిరుద్యోగ యువతి యువకులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎడపెల్లి రవి, ఇసంపల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర




**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 8 :** జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర కొనసాగుతుంది. నగరంలోని నాఖా చౌరస్తా నుండి సుడా చైర్మన్,నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పాదయాత్ర ప్రారంభించి 4,5,26,27,28 డివిజన్ల మీదుగా వైశ్య భవన్ వరకు కొనసాగించారు. పాదయాత్ర ప్రారంభించే ముందు నాయకులు కార్యకర్తలతో నరేందర్ రెడ్డి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసే విధంగా ప్రవర్తిస్తున్న పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు.అదే విధంగా అంబేద్కర్ ను కించపరిచే వ్యాఖ్యలు చేసిన వారిని కూడా క్షమించరాదని ఆయన పేర్కొన్నారు.ఈ పాదయాత్రలో నియోజక వర్గ ఇంచార్జి పురుమల్ల శ్రీనివాస్,ఎండి తాజ్,కర్ర రాజశేఖర్,ఖంరోద్దీన్,షబానా మహ్మద్, షెహెన్షదన్న సింగ్ ,బషీర్,జిడి రమేష్, మసుమ్ ఖాన్, ఖలీల్,బషీర్,భారీ,జమీల్, జాఫర్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు, కార్మికులకు ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్ల పంపిణీ



**చురకలు ప్రతినిధి,మెట్ పల్లి , ఏప్రిల్ 08 :** వ్యవసాయ మార్కెట్ కమిటీ, మెట్ పల్లి మార్కెట్ యార్డు ఆవరణలో ఏఎంసీ చైర్మన్ కూన గోవర్ధన్ రైతులకు మరియు హమాలీ, చాటా కార్మికులకు ఎండా కాలం దృష్ట్యా ఓ.ఆర్.ఎస్ ప్యాకెట్లు పంచడం జరిగింది. చైర్మన్ మాట్లాడుతూ మార్కెట్ యార్డులో పనిచేసే కార్మికులకు ఎండలో నిరసించి పోకుండా ప్రతి ఒక్కరికి ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఒక్క కార్మికులు ఎండాకాలం దృశ్య ఓ.ఆర్.ఎస్ పాకెట్ తాగాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమములో కార్యదర్శి ఇంద్రసేన రెడ్డి పర్యవేక్షకులు హరికృష్ణ, మరియు హమాలీ అధ్యక్షులు రాజయ్య, చాటా అధ్యక్షులు ఆయిలవ్వ మరియు రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ ఏప్రిల్ 8 :** గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించాలి అని కాంగ్రెస్ నాయకులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి అంబిరి శ్రీనివాస్ పటేల్ అన్నారు. మంగళవారం కమాన్ పూర్ మండల కేంద్రంలో రామన్న యువసేన సభ్యులు మేడగొని విజయ్ జంగేపల్లి రవి, మెరుగు కుమార్ గుంజపడుగు నరేష్ గోశిక వరప్రసాద్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన



క్రికెట్ పోటీల్లో ఫైనల్ విజేతలకు బహుమతులను అందజేశారు. ముందుగా బ్యాటింగ్ చేసిన జూలపల్లి కి చెందిన జనతా గ్యారేజ్ జట్టు మొదట బ్యాటింగ్ చేసి 8 ఓవర్లలో 64 పరుగులు చేయగా కమాన్ పూర్ మండల కేంద్రానికి చెందిన 11 కెవి జట్టు 65 పరుగులు సాధించింది. ప్రథమ స్థానం సంపాదించిన కమాన్ పూర్ జట్టుకు 5016 రూపాయలు ఫైనల్ లో ఓడిపోయిన జట్టుకు 2016 రూపాయలు అందజేశారు. అలాగే మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా మట్ట రమేష్ ఎంపికయ్యారు.ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ వేసవి సెలవుల్లో గ్రామీణ ప్రాంతాల్లో క్రికెట్ పోటీలు నిర్వహించడం వల్ల ఆటవిడుపుగా ఉంటుందని పేర్కొన్నారు. అలాగే గెలుపొందిన జట్టుకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇనగంటి జగన్నాథరావు , రంగుసత్యం, నల్లవెల్లి శంకర్, కుక్క రవి బొజ్జ రాజా సాగర్ (మాజీ ఉపసర్పంచ్) లల్లు చత్రపతి శివాజీ యూత్ అధ్యక్షుడు జంగిపల్లి సతీష్, మల్యాల తిరుపతి గౌడ సంఘం అధ్యక్షుడు నగ్గూర్ నరసయ్య, చదువు వెంకట్ రెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అంతరిక్ష పరిజ్ఞానంపై విద్యార్థులకు అవగాహన

**-ఇస్రో, నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ ఆధ్వర్యంలో స్పేస్ ఆన్ వీల్స్ ప్రదర్శన**

**-రుక్మాపూర్ సైనిక పాఠశాల విద్యార్థులకు అరుదైన అవకాశం**



**చురకలు ప్రతినిధి, చొప్పదండి, ఏప్రిల్, 08 :** అంతరిక్ష విజ్ఞానాన్ని విద్యార్థుల చెంతకు తీసుకువెళ్లాలన్న లక్ష్యంలో భాగంగా, వారికి సులభంగా అర్థమయ్యే రీతిలో ఈ విజ్ఞానాన్ని తెలియజేయాలనే ఆలోచనతో భారత అంతరిక్ష ప్రయోగ సంస్థ (ఇస్రో), హైదరాబాద్ నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ గత రెండు సంవత్సరాలుగా స్పేస్ ఆన్ వీల్స్ పేరిట సంచార ప్రదర్శనశాల నిర్వహిస్తున్నాయి. దేశం లోని ముఖ్య పట్టణాలకే పరిమితం అయిన ఈ ప్రదర్శన మొట్టమొదటిసారి గ్రామీణ ప్రాంతాల చెంతకు చేరింది. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రుక్మాపూర్ సైనిక పాఠశాల విద్యార్థుల కోసం మంగళవారం ఈ ప్రదర్శన చేపట్టారు.ప్రత్యేక వాహనంలో ఉపగ్రహ నమూనాలు, లాంచ్ వెహికల్స్, భారత అంతరిక్ష ప్రయోగాల విజయాలు, భవిష్యత్తు ప్రాజెక్టు వివరాలు, అంతరిక్ష విజ్ఞాన సంబంధిత వీడియోలు ప్రదర్శిస్తారు. స్పేస్ ఆన్ వీల్స్ పేరిట ఇస్రో నిర్వహిస్తున్న సంచార వాహన ప్రదర్శన గడచిన రెండేళ్లలో అనేక రాష్ట్రాలలో పర్యటించి లక్షలాది మంది విద్యార్థులకు అంతరిక్ష పరిజ్ఞానం పట్ల అవగాహన కల్పించింది .విద్యార్థులకు అంతరిక్ష అంశాలను పరిచయం చేయటం, ఆ దిశగా వారిలో ఆసక్తి పెంపొందించడం, అవగాహన కల్పించడం, ఆసక్తిగల విద్యార్థులు ఈ రంగంలో అవకాశాలు అంది పుచ్చుకొనే




ప్రయత్నాలు చేయడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం.ఇంతవరకు పట్టణ ప్రాంతాల్లోని పాఠశాలలు మాత్రమే ఉపయోగించుకున్న ఈ అవకాశం మొదటిసారిగా రుక్మాపూర్ గ్రామంలోని తెలంగాణ రాష్ట్ర గురుకుల సైనిక పాఠశాలకు లభించింది.ఈ కార్యక్రమం లో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉపగ్రహ నమూనాలు, రాకెట్ లాంచింగ్ విధానము, భారత అంతరిక్ష ప్రయోగాల విజయాలు మొదలగు అంశాలను ప్రత్యక్షంగా చూడటం ద్వారా ప్రత్యేక అనుభూతి పొందారు. విద్యార్థులలో అంతరిక్షం పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఈ కార్యక్రమం దోహద పడింది.ప్రదర్శనలో పాల్గొన్న సైంటిస్ట్ గైడ్లు విద్యార్థులకు ప్రతి అంశాన్ని కూలంకషంగా అర్థమయ్యే విధంగా క్షుణ్ణంగా వివరించారు. విద్యార్థులు అడిగిన ప్రశ్నలకు సహనంతో సమాధానాలు చెప్పారు. ప్రదర్శన అనంతరం విద్యార్థులు భవిష్యత్తులో అంతరిక్ష శాస్త్రవేత్తలు కావాలన్న ఆసక్తిని వ్యక్తి పరిచారు.ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులలో పరిశోధ నాత్మక దృక్పథాన్ని పెంపొందించడానికి దోహద పడతాయనీ, భారత అంతరిక్ష విజ్ఞానాన్ని అందరికీ చేరవేయడంలో ఇస్రో చేస్తున్న కృషి అభినందనీయమని పాఠశాల నిర్వాహకులు పేర్కొన్నారు. స్పేస్ ఆన్ వీల్స్ ద్వారా రీచ్ ది అన్ రీచబుల్ లక్ష్యాన్ని విద్యార్థులకు వివరించిన గైడ్ శాస్త్రవేత్తలు డాక్టర్ ఆర్ శ్రీనివాస్, డాక్టర్ టీ.శంకర్ ప్రసాద్ లను పాఠశాల డైరెక్టర్ కల్నల్ కేసీ రావు, ప్రిన్సిపల్ కాళహస్తి, ప్రోగ్రాం కోఆర్డినేటర్ గౌతమి కృష్ణకుమారి, ఉపాధ్యాయులు అభినందించారు.

# కరాటే అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి పొందిన క్రీడ

**-కరాటేతో ఆత్మస్థైర్యం, ఆత్మ విశ్వాసం పెంపొందుతాయి**

**-అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, ఏప్రిల్ 8 :**

కరాటే అంతర్జాతీయ స్థాయి ఖ్యాతి పొందిన యుద్ధక్రీడ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేతడాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. మంగళ వారం జగిత్యాల జిల్లా మల్యాల ఆల్ఫోర్స్ ఎన్ ఎస్ వి



పాఠశాలలో కరాటే అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, కోచ్ మర్రిపెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులకు బెల్టులు మరియు సర్టిఫికెట్ల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరాటే అనేది అతి ప్రాచీనమైన యుద్ధ కల అని అన్ని యుద్ధవిద్యలకు ఇది మాతృ కల అని కరాటే నేర్చుకోవటం ద్వారా ఆత్మ రక్షణ తో పాటు శారీరకంగా మానసికంగా దృడంగా తయారవతరన్నారు. కరాటేతో ఆత్మస్థైర్యం, ఆత్మ విశ్వాసం పెంపొందుతాయి నేటి సమాజం లో జరుగుతున్న అఘాయిత్యాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి మహిళా కరాటే నేర్చుకోవాలన్నారు. క్రీడల ద్వారా కలిగే విశిష్ట లాభాలను విద్యార్థులకు వివరించారు .కరాటే అసోసియేషన్ రాష్ట్ర ఛైర్మెన్ & చీఫ్ ఎగ్జామినర్ కె వసంత్ కుమార్ విద్యార్థులకు ప్రతిభ పరీక్ష నిర్వహించి కరాటే లో వివిధ స్థాయి ఎల్లో, ఆరేంజ్, గ్రీన్, బ్లూ, మెరూన్, బ్రౌన్ బెల్ట్ లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ సవరణ రద్దుకు పోస్టు కార్డుల ఉద్యమం

**చురకలు విలేకరి, జగిత్యాల, ఏప్రిల్ 8 :** పెన్షన్లకు కోతలు పెట్టే పెన్షన్ సవరణ రద్దు చేయాలని కేంద్రప్రభుత్వం ను కోరుతూ ప్రధాన మంత్రి మోదీకి తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో పోస్టుకార్డుల ఉద్యమం చేపట్టారు.మంగళవారం అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం సంఘ కార్యాలయంలో జిల్లా ,డివిజన్,మండల శాఖల ప్రతినిధులు సమావేశమై ప్రధానమంత్రి మోదీకి పోస్టు కార్డులపై వినతులు రాసిన పెన్షనర్లు పోస్టల్



డబ్బాలో పోస్టు కార్డులు వేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ పాత పెన్షన్ దారులకు హాని చేసే పెన్షన్ సవరణ బిల్లును 2025-2026 ఆర్థిక బిల్లులో భాగంగా లోక సభలో ఆమోదింప చేసుకోవడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు.ఈ బిల్లు చట్ట రూపములోకి రాగానే కేంద్రప్రభుత్వం అమలుచేస్తే రాష్ట్ర ప్రభుత్వాలు సైతం అమలు చేస్తాయి.ఫలితంగా తెలంగాణ రాష్ట్రం లోని పెన్షనర్లు కూడా తీవ్రంగా నష్టపోతారని, పెన్షనర్ల కడుపుకొట్టే ఈ పెన్షన్ బిల్లు సవరణ ను వెంటనే రద్దు చేయాలని, సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును ప్రస్తావిస్తూ ప్రధానమంత్రి మోదీని తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యం లో కోరారు.రద్దు చేయని పక్షం లో ఉద్యమ కార్యాచరణకు నిర్ణయిస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్, అసోసియేట్ అధ్యక్షుడు పి.సి.హన్మంత్ రెడ్డి, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు వెల్ముల ప్రకాష్ రావు, ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి పూసాల ఆశోక్ రావు,నాయకులు భీమయ్య,నారాయణ,దేవేందర్ రావు,కరుణ, విజయలక్ష్మి,జిల్లా, డివిజన్,మండల యూనిట్ల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న

# జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**-సిరిసిల్ల రెండవ బైపాస్ చంద్రంపేట ఎక్స్ రోడ్ వద్ద ప్రమాదం**

**-కారు, బైక్ ఢీ...ఇద్దరు యువకులకు గాయాలు**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట ఏప్రిల్ 08 :** అధికారిక పర్యటన నిమిత్తం వెళ్తున్న జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా రోడ్డు ప్రమాదం జరిగిన సంఘటన చూసి తన వాహనాన్ని ఆపారు. గాయపడిన యువకులను అంబులెన్స్ లో జిల్లా ఆసుపత్రికి తరలించారు.ప్రమాద ఘటన స్థలంలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఉన్నాయని,అవి నిరంతరం పని చేసేలా చూడాలని మున్సిపల్ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.

## మోదీ జీ.. ఎల్పీజీ గ్యాస్

# సిలిండర్లు ఒక్కటే మిగిలాయా ?

**-కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ ఏప్రిల్ 08 :** కరీంనగర్ కేంద్ర ప్రభుత్వం వంట గ్యాస్ సిలిండర్ ధరను రూ. 50 మేర పెంచడంతో సామాన్య ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం పడుతుందని, తక్షణమే పెంచిన ధరను ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు డిమాండ్ చేశారు. దోపిడీ, మోసానికి మోదీ ప్రభుత్వం కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్నదని, చివరకు గ్యాస్ సిలిండర్లను సైతం విడిచిపెట్టడం లేదని మండి పడ్డారు.మంగళవారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ కేంద్ర ప్రభు త్వం వంట గ్యాస్ ధరను పెంచడం వల్ల పేద కుటుంబాలకు మరింత నష్టం కలుగుతుందన్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్, నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని తాకుతున్న సమయంలో, కొత్తగా గ్యాస్ ధరల పెంపు సామాన్యుడి జీవన వ్యయాన్ని మరింత పెంచి, వారి రోజు వారీ జీవితాన్ని అతలాకుతలం చేస్తాయని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం గతంలో ఉజ్వల యోజన ద్వారా పేదలకు సబ్సిడీతో కూడిన గ్యాస్ సిలిండర్లను అందిస్తామని హామీ ఇచ్చినప్పటికీ, ఈ ధరల పెంపు ఆ హామీలను గాలికి వదిలేసినట్లుగా కనిపిస్తోందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజల ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోక పోవడం దారుణమని, వంట గ్యాస్ ధర పెంచడం వల్ల గృహిణులు, చిరు వ్యాపారులు, రైతులపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే పెంచిన ధరల నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. మోదీ జీ.. ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు ఒక్కటే మిగిలాయా ? అని మండిపడ్డారు ఈసారి ద్రవ్యోల్బణం కొరడా దెబ్బ పేద మహిళల పొదుపు పైనా పడిందనీ, దోపిడీ, మోసం అనే పదాలకు మోదీ ప్రభుత్వం పర్యాయ పదంగా మారిందని రాజేందర్ రావు ధ్వజమెత్తారు.అంతర్జాతీ య మార్కెట్లో ముడి చమురు ధరలు తగ్గినా పెట్రోలు, డీజిల్ ధరలు తగ్గించక పోవడం దారుణమని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో పేద, మధ్య తరగతి కుటుంబాల జీవనం దుర్భరంగా మారిందని రాజేందర్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. 11 ఏళ్ల మోడీ సర్కార్ హాయంలో అంతర్జాతీయ మార్కెట్లో ముడిచములు ధరలు తగ్గినప్పుడల్లా ఎక్సైజ్ సుంకాన్ని పెంచుకుంటూ పోతున్నారని విమర్శించారు. దీంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాజేందర్ రావు పేర్కొన్నారు. తరచూ పెట్రోలు, డీజిల్ వంటగ్యాస్ ధరలు పెంచుకుంటూ పోతున్న కేంద్ర ప్రభుత్వానికి ప్రజలే గట్టి బుద్ధి చెబుతారని హెచ్చరించారు.